క్లుప్తంగా

తహసీల్దార్‌గా సృజన్‌కుమార్



వెంకటాపురం(కె): మండల తహసీల్దార్‌గా నెల్లుట్ల సృజన్‌కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ అంటి నాగరాజు భూపాలపల్లి జిల్లా కాటారం మండలంకు బదిలీకాగా ఖానాపురం మండలంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన సృజన్‌కుమార్‌కు పదోన్నతి కల్పించి వెంకటాపురం తహసీల్దార్‌గా నియమించారు.

మీడియా పనితీరు భేష్..



ఏటూరునాగారం: ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలను రక్షించేందుకు అధికారులకు, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసిన విలేకరుల సేవలు గొప్పవని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. విలేకరుల సేవలను అభినందిస్తూ మంగళవారం ఏటూరునాగారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్‌పాషాకు ప్రశంసపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి అలువాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కుదురుపాక రాజేశ్, కోశాధికారి బట్టు గోపి, గౌరవ అధ్యక్షుడు నూక ప్రభాకర్, గౌరవ సలహాదారు చింతపల్లి వెంకటేశ్వర్లు, ప్రచారకార్యదర్శి బోడా సత్యం, గనపనేని చంద్రశేఖర్, ఈసీ మెంబర్లు ముంద్రాతి సాయి, ఇర్సవడ్ల భిక్షపతి, అక్తర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి అంబులెన్స్ సేవలు



వాజేడు: మండలానికి కేటాయించిన 108 అంబులెన్స్ సేవలను స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రారంభించారు. స్థానిక వైద్యాశాల ఆవరణలో స్థానిక వైద్యాధికారి మధుకర్, ఎంపీపీ శారద, జెడ్పీటీసీ పుష్పలత, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ విజయ, నాగారం సర్పంచ్ ఆదినారాయణ, బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు బుచ్చయ్య టెంకాయ కొట్టి అబులెన్సు ప్రారంభించారు. మండలంలోని ప్రజలు ఆపద సమయంలో 108కి దయల్ చేయాలని, వాహనం అందుబాటులో ఉంటుందని తెలిపారు.

విజేతలకు షీల్డ్‌ల అందజేత



ఎస్‌ఎస్‌తాడ్వాయి: మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన కొప్పుల దలిత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దలిత్ జ్ఞాపకార్థం అతని స్నేహితులు మండలంలోని నార్లాపూర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణంలో మంగళవారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన కబడ్డీ టీంకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాల పీజీ హెచ్‌ఎం కేశవరావు షీల్డ్‌లు అందించారు.

వేతనాలు చెల్లించాలి

ఏటూరునాగారం: మనఊరు–మనబడి పనులు పూర్తి అయిన పాఠశాలల్లో పనిచేస్తున్న వాచ్‌మెన్‌లకు వెంటనే గౌరవ వేతనం చెల్లించాలని తెలంగాణ ప్రొగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హట్కర్ సమ్మయ్య, పల్లె నాగరాజు మంగళవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. మన ఊరు మనబడి మొదటిదశ పనులు పూర్తి అయిన పాఠశాలల్లో వాటి రక్షణ కొరకు రూ. 5వేలు గౌరవ వేతనంతో డే అండ్ నైట్ వాచ్‌మెన్‌లను నియమించినట్లు తెలిపారు. కాని వారికి రెండు నెలలు నుంచి వేతనాలు చెల్లించ లేదని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే వారికి వేతనాలు చెల్లించాలని కోరారు.

సరుకుల పంపిణీ

మల్హర్: మండలంలోని కొయ్యూరు పీవీనగర్ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన కుటుంబాలకు ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నిత్యావసర సరుకులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విరిగిపోయన స్తంభాలను, ధ్వసమైన రోడ్ల సమస్యల గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అయిత కొమల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, వల్లెంకుంట సర్పంచ్ శనిగారపు రమేష్ తదితరులు ఉన్నారు.

మురిసిన మువ్వన్నెల జెండా

వెంకటాపురం(కె) : జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సృజన్‌కుమార్



వాజేడు: జెండా ఆవిష్కరిస్తున్న ఎస్సై



ములుగు రూరల్ : గోవిందరావుపేటలో జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు



జిల్లా వ్యాప్తంగా 77వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీపీలు, తహసీల్దార్ కార్యాలయాల్లో తహసీల్దార్‌లు, పోలీస్‌స్టేషన్‌ల్లో ఎస్సైలు, అటవీశాఖ కార్యాలయంలో రేంజర్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఏటూరునాగారం ఎస్పీ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్పీ సంకీర్త్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ కార్యాలయాల్లో ఆయా పార్టీల మండల అధ్యక్షులు జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయగేయాన్ని ఆలపించారు. మేడారంలోని ఆదివాసీ మ్యూజియంలో జాతీయ జెండాను మ్యూజియం అసిస్టెంట్ క్యూరేటర్ రవి ఆవిష్కరించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఏటూరునాగారం : మండల కేంద్రంలో వివిధ వేషధారణలతో చిన్నారులు



కన్నాయిగూడెం: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సలీం



ఎస్‌ఎస్‌తాడ్వాయి: ఆదివాసీ మ్యూజియంలో జెండా ఆవిష్కరిస్తున్న అసిస్టెంట్ క్యూరేటర్ రవి



ఏటూరునాగారం : జాతీయ జెండాలతో చిన్నారులు



ములుగు రూరల్: వ్యవసాయశాఖ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న డీఏఓ గౌస్‌హైదర్



ఏటూరునాగారం: ఎంపీడీఓ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ, అధికారులు



ఎస్‌ఎస్‌తాడ్వాయి : తహసీల్దార్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు



వాజేడు: సొసైటీ వద్ద జెండా ఆవిష్కరిస్తున్న అంజయ్య



ఏటూరునాగారం : జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్



ములుగు రూరల్ : జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి



ఏటూరునాగారం : జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఏటూరునాగారం : రొయ్యూర్ పీహెచ్‌సీలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న వైద్యాధికారి



వాజేడు: జాతీయ జెండా ఎగురవేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు బుచ్చయ్య



ఏటూరునాగారం : ప్రెస్‌క్లబ్ వద్ద జెండా ఆవిష్కరిస్తున్న అధ్యక్షుడు

మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

ములుగు రూరల్: స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలో అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను పాలకులు కాలరాస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడిచినా మహిళలపై అత్యాచారాలు ఆగడం లేదని, మహిళల రక్షణపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు. ప్రజా సంరక్షణ పభుత్వ బాధ్యతని గుర్తు చేశారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎదురించాల్సిన అవసరం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి, అంబాల పోశాలు, తీగల ఆదిరెడ్డి, రాజేష్, నాగరాజు, మురళిరెడ్డి, రజిత, ధర్మారెడ్డి, కవిత, రాజేశ్వరి, సరిత, సీపీఎం నాయులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

నేటి నుంచి సమ్మెబాట..

కన్నాయిగూడెం: తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ రెండో ఏఎన్‌ఎంలు నేటి (బుధవారం) నుంచి సమ్మెబాట పట్టనున్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తహసీల్దార్ సలీంకు మండంలోని రెండో ఏఎన్‌ఎంలు సమ్మెనోటీస్ అందించారు. గత 15 రోజుల కిందట సమ్మె చేస్తామని ప్రభుత్వానికి తెలిపినా పట్టించుకోలేదని అన్నారు. కరోనా విపత్కకర పరిస్థితుల్లో సైతం తాము విధులు నిర్వర్తించామని గుర్తు చేశారు. తమ సేవలను ప్రశంసించిన ప్రభుత్వం సమస్యలను మాత్రం పరిష్కరించడం లేదని వాపోయారు. ఇపపటికైనా డిమాండ్లను నెరవేర్చాలని, లేని పక్షంలో సమ్మెను విరమించేది లేదని తేల్చి చెప్పారు. కవిత, ఊర్మిల, లక్ష్మి, సబితా, సమ్మక్క, పుణ్యావతి తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

దాతల సేవలు మరువలేనివి

ఏటూరునాగారం: వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన దాతల సేవలు మరవలేనివని ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని కొండాయి, దొడ్ల, మల్యాలలోని వరద బాధితులకు కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులను ఎస్సై అందించారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, గుండెబోయిన శ్రీహరి గౌడ్, సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జ్ పంజాల ఉదయ్‌గౌడ్, చిదిరాల నాగయ్యగౌడ్, చిక్క అశోక్ గౌడ్, వెంకన్నగౌడ్, రాజేష్‌గౌడ్, నవీన్‌గౌడ్, చెంద్రం, బొల్లికొండ వీరస్వామిగౌడ్, ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సరుకులు అందజేస్తున్న ఎస్సై, నాయకులు

పేదోడి బియ్యం పక్కదారి..

- అర్ధరాత్రి బిజినెస్‌కు సహకరిస్తున్న అధికారులు.?
- అక్రమ దందాకు అడ్డాగా కమలాపురం

మంగపేట: ప్రభుత్వం నిరుపేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. పేదల నుంచి రూ. 7 లేదా రూ. 8కి కొనుగోలు చేస్తూ మిల్లర్ల యజమానులకు రూ. 22కు విక్రయిస్తూ దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. స్థానికంగా కొనుగోలు చేస్తున్న దళాకరులు వాటిని భూపాలపల్లి జిల్లాలోని ఓ బడా రైస్‌మిల్లు యజమానికి చేరవేసి అక్కడ నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. మండలంలోని కొందరు వ్యక్తులు కమలాపురాన్ని అడ్డాగా ఏర్పాటు చేసుకుని రేషన్ బియ్యం అక్రమ దందాను కొనసాగిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో రేషన్‌బియ్యం రీసైక్లింగ్ దందా కొనసాగిస్తున్న ఓ రైస్‌మిల్ వ్యాపారికి కొందరు చేరవేయగా మరికొందరు భూపాలపల్లి జిల్లాలోని ఓ రైస్‌మిల్లర్‌కు డీసీఎం, టాటాట్రాలీ ఆటోల ద్వారా రాత్రివేళల్లో దర్జాగ తరలిస్తున్నారు.

ఏజెంట్ల ఏర్పాటు..

బియ్యం అక్రమ దందాను కొనసాగించేందుకు రైస్‌మిల్లు యజమానులు స్థానికంగా కొందరు ఏజంట్లను ఏర్పాటు చేసి దందా కొనసాగిస్తున్నారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి కేజీ బియ్యం రూ. 7 లేదా 8కు కొనుగోలు చేస్తూ రైస్ మిల్లర్ల యజమానులకు రూ. 22 నుంచి రూ. 25 కు విక్రయిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలోని కమలాపురం, బోరునర్సాపురం, రాజుపేటకు చెందిన కొందరు వ్యక్తులతో పాటు మండలానికి ఆనుకుని ఉన్న భద్రాద్రికొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని దుగినేపల్లికి చెందిన కొందరు వ్యక్తులు ఈ అక్రమ రేషన్ బియ్యం దందా కొనసాగిస్తున్నారు



ట్రాలీలో తరలిస్తున్న రేషన్ బియ్యం మూటలు

అర్ధరాత్రి వ్యాపారం

స్థానికంగా ఉండే ఏజెంట్లు ఉదయం నుంచి రాత్రి వరకూ ఇంటింటికీ తిరుగుతూ బియ్యం కొనుగోలు చేస్తారు. వాటిని ఓ ఇంటిలో నిల్వ చేసి ఉంచుతారు. అర్ధరాత్రి డీసీఎం, ట్రాలీ వాహనం రాగానే అందులో లోడ్ చేసి సరిహద్దు దాటవేస్తారు.

పోడు రైతుల కల నెరవేర్చిన సీఎం కేసీఆర్



లబ్ధిదారులకు పోడు భూముల పట్టాలు అందజేస్తున్న వైస్ ఎంపీపీ సంజీవరెడ్డి

ఏటూరునాగారం: పోడు రైతుల కలను నేరవేర్చిన ఏకైక సీఎం కేసీఆర్ అని వైస్‌ఎంపీపీ తుమ్మ సంజీవ రెడ్డి అన్నారు. పోడు రైతులకు పట్టాలు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో పెద్దవెంకటాపురంకు చెందిన 22 మంది పోడు రైతులకు, చిన్నబోయినపల్లికి చెందిన 11 మంది పోడు రైతులకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలను మంగళవారం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన పోడు రైతులకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం న్యాయం చేసిందన్నారు. పోడు రైతులకు రైతుబంధు, రైతుబీమా కూడా వర్తింపజేస్తుందని వెల్లడించారు. ప్రతిపక్షాలు చెప్పే మాటలను ప్రజలు నమ్మొద్దని, అర్హులైన ప్రతిఒక్క పోడు రైతుకు పట్టాదారుపాసుపుస్తకం వస్తుందని అన్నారు. సర్పంచ్ చేల లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, చేల వినయ్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల కోసమే గృహలక్ష్మి పథకం

టేకుమట్ల: ఎన్నికల కోసమే గృహలక్ష్మి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. సోమవారం మండలంలోని వెల్లంపల్లిలో రాత్రి బస చేసి, మంగళవారం ఉదయం వెల్లంపల్లితో పాటు, మండలంలోని ఎంపేడు, కుందనపల్లి, గుమ్మడవెల్లి గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన బాధితులతో పాటు, ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గృహలక్ష్మి పథకంతో మరోసారి నిరుపేదలను మోసం చేసే ప్రయత్నం బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సతీష్‌గౌడ్, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

ఆటో యూనియన్ చేయూత..

వాజేడు: అనారోగ్యంతో బాధపడుతున్న ఆటో డ్రైవర్ కుటుంబానికి స్థానిక ఆటోయూనియన్ సభ్యులు మంగళవారం అండగా నిలిచారు. ధర్మవరం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గొడిసెల సురేష్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందాడు. పేద కుటుంబానికి చెందిన అతనికి ఇల్లు గడిచే పరిస్థితి లేకపోగా విషయం తెలుసుకున్న యూనియన్ సభ్యులు బియ్యం, కూరగాయలు, అందించారు. రాజు, రాము, వెంకన్న, జైబాబు, సంతోష్, సత్తిబాబు, రఘుపతి, రాంబాబు, మహేష్, జంపయ్య పాల్గొన్నారు.



సరుకులు అందజేస్తున్న సభ్యులు